# ప్రజాశక్తి

ఆదివారం 14 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

కర్నూలు | నంద్యాల






# గూడు కూల్చి.. గుండె కోత మిగిల్చి..

- ఖండేరిలో పేదల గుడిసెలు తొలగింపు
- 40 ఏళ్లుగా పేదలు నివాసం
- కోర్టు ఉత్తర్వులతో కూల్చివేసిన మున్సిపల్, పోలీసు అధికారులు
- రోడ్డున పడ్డ బడుగు జీవులు - అధికారుల చర్యలను ఖండించిన సిపిఎం



గుడిసెలను జెసిబితో కూల్చివేయిస్తున్న అధికారులు



గుడిసెలను కూల్చివేస్తుండడంతో రోధిస్తున్న మహిళలు

**ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్/కార్పొరేషన్**

**కాయకష్టం చేసి జానెడు పుట్ట నింపుకునే బక్క జీవులకు కోర్టు ఉత్తర్వులు వారి పాలిట శాపంగా మరాయి. ఏళ్లుగా తలదాచుకుంటున్న వారి గూడు కల ఒకసారిగా చెదిరిపోయింది. బతుకు కాస్త బజారునపడి దిక్కులేని అనాథలుగా మార్చింది. కూల్చొద్దంటూ కాళ్లావేళ్ల పడినా కనికరం చూపకుండా కళ్లముందే నేలమట్టం చేయడంతో వారికి కేవలం గుండె కోతే మిగిలింది. వివరాల్లోకి వెళితే...**

కర్నూలు నగరంలోని ఒకటవ వార్డు ఖండేరిలో డిఎల్‌టిసి వెనక ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో తలదాచుకోవడానికి గూడులేని పేదలు గత 30 ఏళ్లుగా గుడిసెలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. చిన్నపాటి కూలీ పనులు చేసుకుని 12 నిరుపేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వాటిలో కొన్నింటికి ప్రభుత్వ పట్టాలు ఇంటి పనులు కొళాయి పన్నులు, కరెంటు బిల్లులు కూడా మంజూరయ్యాయి. కాగా స్థానికంగా ఉన్న కొంతమంది ప్రభుత్వ స్థలంలో నిబంధనలను విరుద్ధంగా కొట్టాలు వేసుకున్నారని వాటిని తొలగించాలని కోర్టును ఆశ్రయించడంతో ఈ మేరకు కోర్టు గత కొద్ది రోజుల క్రితం ఉత్తర్వులు మిగతా 3లో

# అనుమతుల్లేని ఆస్పత్రులెన్నో..

- అధికారుల లెక్కల్లో నంద్యాల జిల్లాలో 196 - అనధికారికంగా మరెన్నో...
- 25 ప్రయివేట్ ఆసుపత్రులకు వైద్యాధికారులు నోటీసులు

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

నంద్యాల జిల్లాలో ప్రయివేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులకు జిల్లాస్థాయి రిజిస్ట్రేషన్ అథారిటీ, జిల్లా సలహా మండలి సమావేశాలు నిర్వహించి జిల్లాలో ఏఏ ఆస్పత్రులకు అనుమతులు ఉన్నాయి. వేటికి లేవు... వాటి రిజిస్ట్రేషన్ చేయించుకోక పోతే వాటి పైన




తీసుకోవలసిన చర్యలపైన చర్చలు జరగాలి. ఎపిఎంసిఇ చట్టం 2008, క్లినికల్ ఎస్టాబ్లిస్‌మెంట్ చట్టం, జిఓ నెం. 35, 135 లను అనుసరించి జిల్లాలో అన్ని ప్రైవేటు ఆస్పత్రులు, డెంటల్ క్లినిక్స్, లాబరేటరీస్, ఫిజియోథెరపీ సెంటర్లన్నీ క్లినికల్ ఎటాక్ట్ ఎపి.జిఓ ఇన్‌వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందాల్సి ఉండగా అలా జరుగడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న ఆసుపత్రులు ఐదేళ్లు పూర్తయితే మిగతా 3లో



## ప్రశాంత ఎన్నికలే ధ్యేయం - ఎస్‌పి రఘువీర్ రెడ్డి

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల ధ్యేయమని, ప్రజలు కూడా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నంద్యాల జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి కోరారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు.** వార్త 2లో

## ఘనంగా చౌడేశ్వరీ దేవి జ్యోతి మహోత్సవం

**ప్రజాశక్తి - బనగానపల్లె**

మండలంలోని నందవరం గ్రామంలోని చౌడేశ్వరి దేవి దేవస్థానంలో జ్యోతి మహోత్సవం వైభవంగా జరిగింది. శనివారం తెల్లవారుజామున ప్రారంభమైన జ్యోతి ఉత్సవం వైభవంగా సాగింది. జ్యోతులన్నీ అమ్మవారి సన్నిధికి చేరుకోవడం తో మహోత్సవం ముగిసింది. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి మిగతా 3లో



జ్యోతులతో వస్తున్న భక్తులు

## ఆమె మరణించినా బతికే ఉంది..

- అవయవదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు
- లివర్, కిడ్నీలు, గుండె దానం

**ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్**



దొంతు కృష్ణవేణి

అనారోగ్య కారణాలతో ఇంటి ఇల్లాలు మరణించి పుట్టెడు దుఖంలో ఉన్నప్పటికీ వారి కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం ఎందరికో స్ఫూర్తిదాయకమైంది. కడప జిల్లా ప్రొద్దుటూరు ప్రాంతానికి చెందిన దొంతు కృష్ణవేణి (38) గృహిణి. గురువారం ఫిట్స్ రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక ఆసుప్రతికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు కిమ్స్ మిగతా 3లో







# నిర్భయంగా ఓటు వేయండి : ఎస్‌పి కృష్ణ కాంత్

**ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్**

ఎన్నికలలో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ అన్నారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ఎన్నికలకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని కర్నూలు, ఆదోని , పత్తికొండ సబ్ డివిజన్ లలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలైన 'సశస్త్ర సీమా బల్' సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. నాగాలాపురం పోలీసుస్టేషన్ పరిధిలోని నాగాలాపురం, పెంచికల పాడు, బుడిదపాడు, పర్ల గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. నాగాలాపురం ఎస్సై ఎపి. శ్రీనివాసులు పాల్గొన్నారు. పెద్ద తుంబళం పోలీసుస్టేషన్ పరిధిలోని జలిమంచి, దొడ్డనగేరి, మాంత్రికి గ్రామాల్లో గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ట్రైనీ డిఎస్పీ ధీరజ్ , ఆదోని రూరల్ ఇన్స్పెక్టర్ జి. నిరంజన రెడ్డి , పెద్దతుంబలం ఎస్. ఐ చిన్న పీరయ్య , ఆదోని రూరల్ సర్కిల్ సిబ్బంది , ఎస్.ఎస్.బి. పోలీసుసిబ్బంది పాల్గొన్నారు. హాలహర్వి పోలీసుస్టేషన్ పరిధిలోని శాఖబండ, దేవనహాల్, కుక్కరచేడు, చింతకుంట గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. హాలహర్వి ఎస్ఐ నరేంద్ర పాల్గొన్నారు.



ప్రశాంత ఓటు హక్కుకోసం సాయుధ బలగాల భరోసా, భద్రత కల్పిస్తున్న దృశ్యం

## లక్ష్మీనారాయణ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**



ఉపాధ్యాయుడిగా అధ్యాపకుడిగా ప్రిన్సిపల్‌గా వీరం లక్ష్మీనారాయణ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని రాయలసీమ ఆర్థిక సంఘ వ్యవస్థాపకులు మన్సూర్ రెహ్మాన్, రిటైర్డ్ ప్రిన్సిపల్ మల్లెల కృష్ణారెడ్డి, కర్నూలు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి శనివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. సాధారణ జీవనశైలిని అవలంబించి గొప్ప మానవ సంబంధాలు పరోపకరతత్వం వంటి లక్షణాలతో ఆయన తన జీవితాన్ని కొనసాగించారని పేర్కొన్నారు.

## సెలవురోజుల్లోనూ పన్ను వసూలు కౌంటర్లు

**రెవిన్యూ ఆఫీసర్ కె ఎం డి జునైద్**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాలు సెలవు రోజుల్లోనూ పనిచేస్తాయని కార్పొరేషన్ రెవిన్యూ ఆఫీసర్ కెఎండి జునైద్ , మేనేజర్ చిన్నరాముడు తెలిపారు. ఈ నెలాఖరులోపు 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఏకమొత్తంగా చెల్లించిన పన్నుదారులు 5 శాతం రాయితీ పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రెండవ శనివారం నగర పాలక సంస్థ కార్యాలయం లోని పన్ను వసూలు కేంద్రాలలో రూ.25.54 లక్షలు ఆస్తి పన్ను , రూ.2.87 లక్షలు కుళాయి పన్ను వసూలు అయిందని రెవిన్యూ ఆఫీసర్ కెఎండి జునైద్ తెలిపారు.

## ఇంటర్‌లో శ్రీ విద్యాసాయి ఉత్తమ ఫలితాలు

**ప్రజాశక్తి-మద్దికేర**

మద్దికేరలో శ్రీ విద్యాసాయి జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ వెంకట మాధవ్ తెలిపారు. షేక్ ఆసియా బైపిసి సెకండ్ ఇయర్ 885 మార్కులు, మొలగవెలి పవన్, సెకండ్ ఇయర్ సిఇసి 860 మార్కులు, ఎనుముల స్వాతి ఫస్ట్ ఎంపిసి 449 మార్కులు, మాత్రికి ఇందు ఫస్ట్ ఇయర్ బైపిసి 415 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాఠశాల ఆవరణలో విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారన్నారు. కరస్పాండ్ వెంకట మాధవ్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ కళాశాలలో మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా ఉపాధ్యాయుల కృషివల్లే ఈ ఫలితాలు వస్తున్నాయన్నారు.



## ఘనంగా వీరభద్ర స్వామి రథోత్సవం..

**ప్రజాశక్తి తుగ్గలి**

మండలం పరిధిలోని ఎద్దుల దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీకాళికామాత శ్రీవీరభద్ర స్వామి కళ్యాణ రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివాయం సాయంత్రం వీరభద్ర రథోత్సవ కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అదేవిధంగా శ్రీ కాళికామాత సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామివారికి మొక్కుకున్న మొక్కుబళ్లను భక్తులు సమర్పించారు. అనంతరం సాయంత్రం వీరభద్ర స్వామి రథోత్సవంవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి విజయ్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచి వీరేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో కృష్ణవేణి(38) ఒ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ మహిళ బ్రెయిన్ డెత్ అయింది.. ఆ మహిళ నుంచి అవయవాలను సేకరించారు. ఈ మహిళ బ్రెయిన్లో బ్లీడింగ్ అయ్యి బ్రెయిన్ డెత్ అయింది.. వాళ్ళ కుటుంబ సభ్యులు అవయవాలు దానం చేయడానికి ఒప్పుకున్నారు..జీవన్‌దాన్ సభ్యులు ఆమె గుండెను తిరుపతి పద్మావతి ఆసుపత్రికి, కాలేయాన్ని స్విమ్స్ తిరుపతి ఆసుపత్రికి కేటాయించారు.. అదేవిధంగా ఒక కిడ్నీని కిమ్స్ కర్నూలు ఆసుపత్రికి, ఒక కిడ్నీని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అలాట్ చేశారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల నుంచి నెఫ్రాలజీ , యురాలజీ వైద్య బృందంతో పాటు మేము కూడా గుండెను తొలగించే సభ్యులుతో పాల్గొన్నారు. స్విమ్స్ పద్మావతి ఆసుపత్రి నుంచి ఇందుకోసం ప్రత్యేక వైద్య బృందాలు వచ్చాయి.. కాలేయ, గుండెను స్పెషల్ గా హెలికాప్టర్ ద్వారా కర్నూలు నుంచి తిరుపతికి తీసుకెళ్లారు.. దీనికి పోలీసు వారి సహకారంతో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. తరువాత కర్నూలు ఆసుపత్రిలో ఒక కిడ్నీ ఫెయిల్యూర్ పేషెంట్‌కు మా బృందం యూరాలజీ నిపుణులు డాక్టర్ సీతారామయ్య, నెఫ్రాలజీని నిపణులు, మత్తుమందు నిపణులు డాక్టర్ చింత ప్రభాకర్ రెడ్డి కలిసి కిడ్నీ మార్పిడి చేశారు. ఈ విధంగా కర్నూల్ లో ఆసుపత్రిలో రెండవ సారి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చేశారు. ఇంకా దగ్గర కాలేయం ఊపిరితిత్తులు, గుండె మార్పిడి కూడా జరగాల్సి ఉంది.. అది కొంచెం ఖర్చుతో కూడుకున్న పని అయినా కొన్నాళ్లలో అది కూడా పూర్తి అవుతుందని ఆశాభావంతో ఉన్నాం.

## యోగ ద్వారా ఆరోగ్య పరిరక్షణ

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

ప్రతి ఒక్కరూ నిరంతరం యోగా సాధన ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని ప్రజా పరిరక్షణ సమితి గౌరవాధ్యక్షుడు పద్మా నంద యోగి అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని ఆ సమితి కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కె.బలరాంతో కలిసి ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం కోసం ధ్యానం, మెడిటేషన్, తప్పక పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథం కలిగి ఉండాలన్నారు..రోజు 500మీటర్లు నడక వ్యాయామము చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా పరిరక్షణ సమితి నాయకులు డేవిడ్, డైమండ్ అబ్దుల్ సలాం, పురుషోత్తమ, కవి భైరవ ,నరసింహ, సూరి శివమణి ఈశ్వర్, చంద్ర శేఖర్, శివ, కల్లూరు వేంకటేష్,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మేటి క్రీడాకారులుగా రాణించాలి

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

అంది వచ్చిన అవకాశాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని మేటి క్రీడాకారులుగా రాణించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జాతీయ యోగ సంఘం సంయుక్త కార్యదర్శి న్యాయవాది శ్రీధర్ రెడ్డి లు అన్నారు. శనివారం జిల్లా మాడ్రన్ పెంటతలన్ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి లేజర్‌రన్ ఎంపిక పోటీలను నగరంలోని అవుట్‌డోర్ స్టేడియంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్‌డిఒ భూపతిరావు మాట్లాడుతూ గతేడాది గోవాలో జరిగిన జాతీయ క్రీడల్లో కర్నూలు జిల్లాకి చెందిన క్రీడాకారుడు వెంకటేష్ మోడరన్ పెంటతలన్ విభాగంలో పాల్గొని పతకం సాధించారని గుర్తు చేశారు. అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా తరుపున ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20 నుంచి 21 వరకు నెల్లూరు జిల్లా కావాలిలో జరగబోయే 8వ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా సంఘం మోడరన్ పెంటతలన్ కార్యదర్శి అవినాష్, డిఎస్ఎ శిక్షకులు మహేశ్వరరావు, కాశీ రావు, చంద్రశేఖర్, రవి, జిల్లా సంఘం సంయుక్త కార్యదర్శి మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



లేజర్‌రన్ ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న శ్రీపివాస్‌రెడ్డి



## సూపర్ సిక్స్ పథకాలతో అభివృద్ధి: టిడిపి

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

పంచలింగల గ్రామంలో కోడుమూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు డీ.విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశానుసారం ఇంటింటి ప్రచారంలో కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తీ పాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి ప్రచారాన్ని నిర్వహించారు. విష్ణుసేన అధ్వర్యంలో చేపట్టిన పలు సేవ కార్యక్రమాలు ప్రజలకి వివరించారు. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కర పత్రం అందజేశారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.

## గౌరు చరిత విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం పెద్ద కొట్టాల, చిన్న కొట్టాల, రేమ డూరు, పుసులూరు, బొల్లవరం, గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డితోపాటు కూటమి నాయకులు పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేని ఫెస్టోలోని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్-6 పథ కాలు ప్రజలకు వివరించారు. పాణ్యం నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో టిడిపి, జనసేన బిజెపి కూటమి ప్రభంజనం ఖాయమని ప్రజలు తమ నీరాజనాలతో చెబుతున్నారని అన్నారు. గ్రామాల్లో రోడ్‌షో కార్యక్రమాలును పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితా రెడ్డి నిర్వహించారు. చిన్న కొట్టాల గ్రామానికి చెందిన వైసిపి ముఖ్య నాయకులు సోమన్న, దుబ్బన్న గోవింద్ తో పాటు 50 కుటుంబాలు గౌరు చరిత రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు చింతాసురేష్, టిడిపి మండల అధ్యక్షుడు డి రామాంజ నేయులు, మాజీ ఎంపిపి వాకటి మాధవి, మాదేశ్, తడకనపల్లె సర్పంచి సహరబీ, పాణ్యం తెలుగు యువత అధ్యక్షుడు జవాజి గంగాధర్ గౌడ్, కురువ ధనుంజయ, కేతూరు మధు, చిన్న బీచూ పల్లి, మండల నాయకులు పుసు లూరు ప్రభాకర్ రెడ్డి, పెద్దకొట్టాల మురలి రెడ్డి, రంగారెడ్డి, ఖాసిం, అక్బర్ భాష, రేమడురు రామ నాయుడు పాల్గొన్నారు

# గూడు కూల్చి.. గుండె కోత మిగిల్చి..

**మొదటి పేజీ తరువాయి...** ఇచ్చినట్లు సమాచారం. పేదలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే శనివారం తెల్లవారుజామున ఆరు గంటలకే భారీ ఎత్తున మున్సిపల్ అధికారులు పోలీసు బలగాలతో కండేరిలో పేదలనివాసాలకు చేరుకొని జెసిబిలతో కూల్చేశారు. బాధితులు కూల్చోద్దని నెత్తినూరు కొట్టుకుంటూ కాళ్ల వెళ్ళబడినా వారి ఆవేదన అరణ్య రోదనగానే మిగిలింది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకపోవడంతో వారి తట్టబుట్ట సామాను అంతా రోడ్డుపైన వేసుకోవాల్సి వచ్చింది. దిక్కులేని అనాధల్లా వారి పరిస్థితి కనిపించింది. ఉన్న గూడు కాస్త కళ్ళముందే కూల్చివేయడంతో బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

**సిపిఎం నాయకులను పోలీసుల అడ్డగింపు**

పేదల గుడిసెలను కూల్చివేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న సిపిఎం నాయకులు తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకొని పేదలకు అన్యాయం చేయొద్దని మున్సిపల్, పోలీసు అధికారులతో వాదించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు కూడా నిషేధిత ప్రాంతం అంటూ అధికారులు వారిని అనుమతించలేదు. వారికి కనీసం ప్రత్యామ్నాయంగా ఇళ్లను నిర్మించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి**

**- సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి. షరీఫ్**

ఎపి ఉపాధి కల్పన , శిక్షణ శాఖ ప్రభుత్వ జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం పారిశ్రామిక శిక్షణ సంస్థ కార్యాలయం వెనకాల ప్రభుత్వ స్థలంలో 12 మంది పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. వాటిని కమిషనర్ ఎ. భార్గవ్ తేజ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు డిసిపి సంధ్య వారి బృందం ఆధ్వర్యంలో నగరంలోని పోలీసులను మోహరించి ఉదయం 6 గంటల 30 నిమిషాల నుండి 9:30 గంటల వరకు కూల్చి వేశారు. వారికి నష్టపరిహారం చెల్లించి పునరావాసం ఏర్పాటు చేయాలి.

**హైకోర్టు, కమిషనర్ ఆదేశాలతో కూల్చేశాం**

**- పట్టణ ప్రణాళిక విభాగం డిసిపి సంధ్య**

నగరంలోని వీర పోగు సురేష్ ఆ స్థలంపై హై కోర్టులో కేసు వేయడంతో గత సంవత్సరం ఏప్రిల్ 23న వాటిని కూల్చి వేయమని నగరపాలక సంస్థను ప్రణాళిక విభాగానికి కోర్టు నుండి ఆదేశాలు వచ్చాయి. అక్కడ నివాసముంటున్న వారికి నోటీసులు ఇచ్చిన ఖాళీ చేయకపోవడంతో కోర్టు కమిషనర్ కు కోర్టుకు హాజరై సమాధానం చెప్పుకోవాలి లేదంటే అరెస్టు వారెంట్ జారీ చూస్తామని చెప్పడంతో నగరపాలక సంస్థ విభాగం అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య వాటిని కూల్చి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం డిసిపి సంధ్య, ఎసిపిలు, టిపిఎస్ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆమె మరణించినా బతికే ఉంది..

**మొదటి పేజీ తరువాయి...** హాస్పిటల్ తరలించారు. రోగిని పరిశీలించిన వైద్యులు తలలో బ్లడ్ క్లాట్ అయ్యిందని గుర్తించారు. ఆమెను రక్షించడానికి రెండు రోజులుగా వైద్యులు ఎంతో శ్రమించారు. దురదృష్టవశాత్తూ శనివారం ఉదయం బ్రెయిన్ డెడ్ అయ్యారు. ఆ తర్వాత అవయవ దానంపై అవయవ దాన సమన్వయ కర్తలు మృతురాలి కుటుంబ సభ్యులకు, బంధువులకు అవగాహన కల్పించారు. అనంతరం భర్త, కుటుంబ సభ్యుల అంగీకారంతో లివర్, కిడ్నీలు, గుండె దానం చేశారు. చనిపోతూ కూడా మరో నలుగురికి ప్రాణదానం చేయడం మాకు గర్వంగా ఉందని మృతురాలి భర్త, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం జీవన్ ధాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ రాంబాబు ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఏర్పాటు చేసిన గ్రీన్ ఛానెల్ ద్వారా లివర్, గుండెను వాయు మార్గంలో తిరుపతికి తరలించారు. కిడ్నీని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని జీవన్ ధాన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఆమె పార్థివదేహం తరలించే ముందు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది గౌరవ వందనం చేశారు.

# ప్రశాంత ఎన్నికలే ధ్యేయం : ఎస్పి

**- ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు**

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల ధ్యేయమని, ప్రజలు కూడా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి కోరారు. శనివారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఆళ్లగడ్డ స్థానిక పోలీసులతో పట్టణంలోని పలు ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసులతో కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించరాదన్నారు. ఎక్కడ ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, కొందరిని బైండోవర్ చేశామన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుల, మత, వర్గాల మధ్య విద్వేషాలకు, విభేదాలకు దారి తీసే విధంగా ప్రసంగాలు చేయరాదని,సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదన్నారు. తప్పుడు సమాచారాన్ని లేదా తెలియని సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా మరి ఏ ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాప్తి చేయరాదని తెలిపారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు పెట్టరాదని సూచించారు. వివాదాస్పద పోస్టింగులు వాట్సాప్‌లలో పెడితే అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ డిఎస్పి ఎస్.షర్ఫుద్దీన్, ట్రైనింగ్ డిఎస్పి రఘువీర్, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ నగీనా, రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంత్ నాయక్, రూరల్ ఎస్సై నరసింహులు, కేంద్ర సాయుధ బలగాల అధికారులు, సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్ల వాసికి ఫూలే లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు

**ప్రజాశక్తి - కొలిమిగుండ్ల**




కొలిమిగుండ్లకు చెందిన రచయిత, కవి, రేడియో,స్టేజి డ్రామా ఆర్టిస్ట్, జర్నలిస్టు అయిన పల్లోలి శేఖర్ బాబు మహాత్మ జ్యోతిరావు ఫూలే లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డుకు ఎంపిక అయ్యారు. కడప జిల్లా పొద్దుటూరు పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ డాక్టర్ కె.చక్రవర్తి ఈ అవార్డును శేఖర్ బాబుకు ప్రకటించారు. అవార్డు పొందిన పల్లోలి శేఖర్ బాబు మాట్లాడుతూ ఈ అవార్డుతో సామాజిక చైతన్య బాధ్యత మరింత పెరిగిందన్నారు. మానవ సంబంధాలు, చైతన్యం, సామాజిక స్పృహ కలిగిన అభ్యుదయ కవిత్వం, రచనలు మరింతగా చేస్తానని తెలిపారు.

# అనుమతుల్లేని ఆస్పత్రులెన్నో...

**మొదటి పేజీ తరువాయి...** రెన్యువల్ చేసుకోవాలసి ఉంది.. కానీ అలా జరుగడం లేదు... రెన్యూవల్ సంగతి దేవుడెరుగు... అసలు ఆస్పత్రులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు.. ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండానే జిల్లా కేంద్రంలో పెద్ద పెద్ద భవంతుల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లు విచ్చల విడిగా నిర్వహిస్తున్నారు. జిల్లాలో 196 ప్రయివేట్ ఆసుపత్రులు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. వారి లెక్కల్లో లేని ఆస్పత్రులు కోకొల్లలుగా ఉన్నాయి. అధికారులు ప్రయివేట్ ఆస్పత్రులను తనిఖీ చేసినప్పుడు సరైన పరికరాలు, వసతులు లేవని వాటికీ వివరణ ఇవ్వాలని జిల్లాలో ఇప్పటి వరకు 25 ఆసుపత్రులకు నోటీసులు ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. వాటికీ ఇంకా ప్రయివేట్ యాజమాన్యాల నుండి ఇంతవరకు వివరణ రాలేదని సమాచారం.

**ఆస్పత్రులలో అడ్రస్ లేని ధరల పట్టిక :** ప్రయివేటు ఆస్పత్రుల్లో ధరల పట్టిక ప్రదర్శించాలని, ప్రతి చికిత్సను తప్పని సరిగా ఆన్‌లైన్ చేయడంతో పాటు ప్రసవాలు, మరణాలు పోర్టల్లో నమోదు చేయాల్సి ఉండగా ఆ ప్రక్రియ జరుగడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి..

**చర్యలు శూన్యం.. :** రిజిస్ట్రేషన్, రెన్యువల్ లేకుండా నడిపే సంస్థల పట్ల కఠిన చర్యలు తీసుకోవలసిన అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో ఒక్క ఆస్పత్రి పైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

**రిజిస్ట్రేషన్ లేకుంటే చర్యలు**



నంద్యాలలో ప్రయివేట్ ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అలా చేయించుకోని ప్రయివేట్ ఆసుపత్రులపైన కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే 26 ఆసుపత్రులకు నోటీసులు జారీ చేశాం.. కొన్నిటికి వివరణ వచ్చింది.. మరికొన్ని ఇవ్వాల్సి ఉంది.

**- డాక్టర్ ఆర్. వెంకటరమణ,**
**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, నంద్యాల.**

# శిల్పుల సమస్యలను పరిష్కరిస్తాం : గంగుల

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

శిల్పులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శిల్పుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ శిల్పుల సమస్యలు అడిగి తెలుసుకొని, శిల్పుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గంగుల సుదర్శన్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ ఎస్‌వి జగన్మోహన్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గంగుల ప్రభాకర్ రెడ్డిని సన్మానిస్తున్న ఇడమ కంటి శంకరాచారి

# బహిరంగ ప్రకటన

యింది మూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా, యన్. సుబ్రమణ్యం, తండ్రి. యన్.వెంకటరమణయ్య, ఇంటి నెం 40/364, విద్యానగర్, కర్నూలు సిటీ, కర్నూలు జిల్లా నందు ఉండే ఇతను 10-08-1990 తేదీన ప్లాట్ నెంబరు 20 ఉత్తరదిశ భాగమును డి. చిన్నమద్దయ్య, తండ్రి. డి. రామయ్య, ఇంటి నెం. 12/24-బి, రాంరహీమ్ నగర్, కల్లూరు గ్రామం & మండలం, కర్నూలు జిల్లా వారి నుండి డాక్యుమెంట్ నెంబరు 3853/1990 ద్వారా కొన్నారు. దానికి సంబంధించిన లింకుడాక్యుమెంట్ నెం. 1820/1987 ను అతను పోగొట్టుకున్నాడు. ఆ లింకు డాక్యుమెంట్ లేకుండానే అతను SBI, RASMECC, KURNOOL నందు లోన్ తీసుకున్నాడు. కావున పై తెలిపిన లింకు డాక్యుమెంటుకు సంబంధించి ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల 15 రోజుల లోపల క్రింద తెలిపిన అడ్రస్సుకు గాని లేదా సెల్ నెంబరుకు గాని తెలుపవలెను, లేని యెడల ఎటువంటి ఆక్షేపణలు లేవు అని భావించబడును.

షెడ్యూలు :- కర్నూలు డి. కల్లూరు సబ్.డి. కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాకు చెందిన 81వ వార్డు, రాంరహీంనగర్, కల్లూరు సర్వే నెం. 485 & 564/1 ఇంటి నెం. 81/24-ఎ-1 ప్లాట్ నెం.20 ఉత్తర దిశ భాగంలో నిర్మించిన ఇంటికి చెక్కుబంది.

తూర్పు : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు
పడమర : 15వ నెంబరు ప్లాటు
ఉత్తరం : ప్లాటు నెంబరు 19
దక్షిణం : నల్లప్పగారి వెంకటేశ్వర్లు, రామచంద్రుడు జాయింట్ కొన్న 20వ నెంబరు ప్లాటులో అర్ధము.

**కొలతలు :-** తూర్పు-పడమర 50 అడుగులు,
ఉత్తర-దక్షిణం : 15 1/2 అడుగులు
మొత్తం విస్తీర్ణం 133.33 చ.గజాలు.

**కె. వెంకటేశ్వర్లు**
అడ్వకేటు, డోర్ నెం.40-837-సి,
యస్.బి.ఐ. మెయిన్ బ్రాంచ్ దగ్గర కర్నూలు.
సెల్ నెం. 9440245022.

# ఘనంగా చౌడేశ్వరీ దేవి జ్యోతి మహోత్సవం

**మొదటి పేజీ తరువాయి...** విశ్వబ్రాహ్మణ భాస్కరయ్య ఆచారి అమ్మవారికి దిష్టి చుక్క పెట్టడం, అమ్మవారి ఆలయం ఎదురుగా మంటలను రాజేయడం ద్వారా జ్యోతి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. అనంతరం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ, ఆలయ కమిటీ వహీకర్త రాజేశ్వరరావు గ్రామంలోని జ్యోతి మండపం వద్దకు వెళ్లి పూజలు నిర్వహించి జ్యోతి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సంవత్సరం 645 జ్యోతులతో భక్తులు మహోత్సవంలో పాల్గొన్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అమ్మవారికి మొక్కు చెల్లించే వారు గోధుమపిండి, నెయ్యి ద్రవ్యాలతో జ్యోతిని తయారు చేసి, వివిధ రకలుగా అలంకరించి తలపై వుంచుకుని వాయిద్య బృందంతో లయబద్ధంగా నృత్యం చేస్తూ భక్తిగీతాలు ఆలాపిస్తూ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఒంటిగంటకు మొదలైన జ్యోతి ఉత్సవం శనివారం ఉదయం 9 గంటల వరకూ కన్నులపండువగా సాగింది. ఎపి నుండే కాక మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు నుండి వేలాది మంది భక్తులు జ్యోతి మహెూత్సవంలో పాల్గొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పూజలు, గర్భాలయ ప్రవేశాన్ని తాత్కాలికంగా రద్దు చేసి కేవలం అమ్మవారి దర్శనాన్ని మాత్రమే కల్పించారు. ఉత్సవంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకుండా బనగానపల్లె సిఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో నందివర్గం, బనగానపల్లె, ప్యాపిలి, అవుకు ఎస్సైలు తిరుపాలు, రామిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, కిరణ్ బాబు పెద్దసంఖ్యలో పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. బనగానపల్లె ఆర్టీసీ డిపో వారు భక్తుల రాకపోకలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను నడిపారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ జ్యోతి ఉత్సవంలో పాల్గొని గండదీపం మోసి అమ్మవారి మొక్కుబడి తీర్చుకున్నారు.

**కన్నుల పండువగా రథోత్సవం :** చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం 5 గంటలకు అమ్మవారి రథోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. చౌడేశ్వరి మాత ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి రథోత్సవం నిర్వహించారు. భక్తులకు చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఉన్న నిత్య అన్నదాన సత్రం, తొగట వీర క్షత్రియ అన్నదాన సత్రం, యాదవ అన్నదాన సత్రం, ఆర్యవైశ్య అన్నదాన సత్రం, బ్రాహ్మణ అన్నదాన సత్రం ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతులు కల్పించారు.



జ్యోతిని మోస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ



జ్యోతి మహోత్సవంలో పాల్గొన్న భక్తులు


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులు

ఇంటర్ ఫలితాల్లో

## శ్రీదీప విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - ఆత్మకూరు**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో శ్రీదీప బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను చాటారు. ఈ కళాశాల నందు నిర్వహించబడుతున్న వత్తి విద్యా కోర్సులైన ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్స్, వెటర్నరీ కోర్స్ నందు పరీక్ష రాసిన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులైనట్లు కళా శాల ప్రిన్సిపల్ బి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్స్ ఫలితాలలో మా కళాశాలకు చెందిన కె. నిరోషా 900/1000 మార్కులతో జిల్లా స్థాయి ప్రథమ స్థానం జె. గిరిజాదేవి 890/1000 మార్కులకు జిల్లా స్థాయి ద్వితీయ స్థానం సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్సుల్లో ఫలితాలలో బి. పద్మావతి 448/500 మార్కులు ఎస్. ఫర్హానా 430/500 మార్కులతో జిల్లాస్థాయి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. వెటర్నరీ కోర్స్ నందు రాధ 446/500, చంద్రకళ 446/500 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం సాధించారు. సుమయ సుల్తానా 411/500 మార్కులతో జిల్లా ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఫలితాలలో విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించినారు. ఈ వృత్తి వి ద్యా కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. ఈ విజయానికి కారకులైన అధ్యాపకులను, విద్యార్థులను కళాశాల యాజమాన్యం డాక్టర్ దీపా నాగవేణి అభినందించారు.

## సత్తాచాటిన కెజిబివి విద్యార్థులు


కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు

**ప్రజాశక్తి - బేతంచర్ల**

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో బేతంచెర్ల పట్టణంలోని కస్తూర్బా ఉన్నత పాఠశాలలో 2023-24లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. అబిదా బేగం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం చదువుతున్న 16 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయగా 14 మంది విద్యార్థులు పాసై 87 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అభ్యసించిన విద్యార్థులు 21 మంది బాలికలు పరీక్షలు రాయగా 18 మంది విద్యార్థులు పాసై 86 శాతం ఉత్తీర్ణతతో సాధించినట్లు ఆమె తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం టాపర్ ఎస్. లీలావతి 500 మార్కులకు గాను 463 మార్కులు సాధించిందన్నారు. ద్వితీయ సంవత్సరం టాపర్ ఎస్. మనీత 1000 మార్కులకు గాను 881 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందని ఆమె అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. అబిదా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కటింగ్ చేసుకుని తమ ఆనందాన్ని వ్యక్తపరుచుకున్నారు.

## 'బాబు ష్యూరిటీ'తో భవిష్యత్తుకు గ్యారెంటీ : కోట్ల

**ప్రజాశక్తి ప్యాపిలి :** బాబు ష్యూరిటీతో యువత భవిష్యత్తుకు గ్యారెంటీ అని కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తనయురాలు కోట్ల చిత్రమ్మ అన్నారు. ప్యాపిలి పట్టణం లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, చల్లా వీరా,వార్డ్ మెంబర్ వెంకటేష్, బైలర్ రమేష్,మల్లికార్జున, పెద్ద రామాంజి, చల్లా అనుదీప్, అక్బర్, ముస్తఫా,జింకల గోపాల్, డిష్ శీను,సంజీవరెడ్డి, ఓబులేసు, దాసు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల మద్దతు మంత్రి బుగ్గనకే

### సమైక్య క్రైస్తవ సంఘం


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**ప్రజాశక్తి-డోన్**

క్రైస్తవుల మద్దతు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికే తమ మద్దతు ఉంటుందని సమైక్య క్రైస్తవ సంఘం ప్రెసిడెంట్ బందెలరాజు, సెక్రటరీ సాల్మన్, పాస్టర్ నిత్యానందంలు అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నందు క్రైస్తవుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. డోన్ నియోజకవర్గం లోని 70 మంది పాస్టర్లు, సంఘ పెద్దలు హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ 2014-2019 సంవత్సరంలలో రెండుసార్లు తన వెంటే ఉంటూ తన గెలుపునకు కృషి చేశారని మీ మేలు మరువలేనని కొనియాడారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని కోరారు. క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ సాంక్షన్ చేయడం జరిగిందని తెలిపారు. పాస్టర్లకు ఇంటి నివాస స్థలంను మంజూరు చేయాలని కోరగా తాను సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం పాస్టర్ల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. 2024 సంవత్సరంలో మూడోసారి ఎమ్మెల్యేగా డోన్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గెలుపు కోసం 70 మంది పాస్టర్లు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు,డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్,ఉమ్మడి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సట్టి. రాజశేఖర్, వైసిపి క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు యాకోబ్,కౌన్సిలర్ నాగేంద్ర,నాయకులు భాస్కర్,బాబు,రమణ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిని వీడి భారీగా టిడిపిలోకి చేరిక





**ప్రజాశక్తి - ఆత్మకూరు**

శ్రీశైలంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. శనివారం నాడు శ్రీశైలానికి చెందిన వైసిపికి నాయకులు అర్వపల్లి చిన్న మల్లికార్జున, అన్నా వెంకట సుబ్బారావు, కొల్లా సుబ్బారావు, అర్వపల్లి శ్రీనివాసులు, అర్వపల్లి వెంకయ్య, మురళి, కొల్లా సురేష్ తదితరులు సీనియర్ నాయకులు పొట్టి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్య నాయకులు దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో మార్కండే యులు, సత్యం, చిక్క వెంకటేష్, మహేష్ సింగ్, వారితో 140 కుటుంబాలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపి చేరాయని నేతలు తెలిపారు. .

**మాండ్ర సమక్షంలో.. నందికొట్కూరు టౌన్ :** మండలంలోని తుడిచెర్ల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బి రవిచంద్ర, ఎమ్మెల్యే రాంగోపాల్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ సమక్షంలో వైసిపి సర్పంచ్ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి సర్పంచ్ బాలనాద్దిరెడ్డితో పాటు తన అనుచరులు సత్యమయ్య, వెంకటేశ్వర్లు, తలారి రాముడు, మాలిద్ర, చిన్న వెంకటస్వామి, ఎల్లాల ఈశ్వరయ్య, హనుమంతు, ఎల్లాల వెంకటేశ్వర్లు, రామచంద్రుడు, నారాయణ, బాలకృష్ణ బాలేశ్వరయ్య, తదితర దాదాపు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి మాండ్ర శివానందరెడ్డి తదితరులు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# మరోసారి అవకాశం ఇవ్వండి : ఎమ్మెల్యే శిల్పా

**ప్రజాశక్తి - వెలుగోడు**

ఈ నెల 18వ తేదీన నామినేషన్ వేస్తున్నానని, భారీ మెజారిటీతో గెలువబోతున్నామని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం వెలుగోడు పట్టణానికి చెందిన దళితులు మధుమోహన్ ఆధ్వర్యంలో దళిత 12 కుటుంబాలు, అదేవిధంగా పట్టణానికి చెందిన ఉషోదయ వికలాంగుల సమితి నాయకులు మగ్బుల్ హుస్సేన్ 35 సంవత్సరాలుగా టిడిపిలో ఉంటూ నేడు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సమక్షంలో 20 కుటుంబాలతో వైసిపిలో చేరారు. అంతకు ముందు ఇటీవల మృతిచెందిన జెడ్పిటిసి కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్ ఆత్మ శాంతి కొరకు 2 నిమిషాలు మౌనం పాటించారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా


సమావేశంలో మాట్లాడుతున్న ఎం నాగేశ్వర రావు

## బిజెపిని ఓడించండి : సిపిఎం

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

బిజెపితో పొత్తు పెట్టుకున్న పార్టీలను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు కోరారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని భరత్ కాంప్లెక్స్‌లో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం నాయకులు పక్కిరి సాహెబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని, రాష్ట్రంలో బిజెపికి మద్దతు తెలుపుతున్న పార్టీలను ఓడిం చాలని ప్రజలకు సూచించారు. గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం దేశంలో ఎన్నో అరాచకాలు చేసిపేద ప్రజలను నడ్డి విరిచిందని, సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టిందని వారు విమర్శించారు. పార్లమెంటుకు వేసే ఓటు వామపక్షాలు బలపరుస్తున్న ఇండియా కూట మికి ఓటు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న పార్టీలు పరోక్షంగా ప్రత్యక్షంగా బిజెపికి మద్దతునిస్తు న్నాయని ఆ పార్టీలను ఓడించాలని వారు కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేం దుకు ప్రతి పౌరుడు ఆలోచించి బిజెపిని ఓడించాలన్నారు. సిపిఎం నాయకులు గోపాలకృష్ణ, ఓబులేసు, శ్రీనివాసులు, కర్ర, ఈశ్వరమ్మ, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ జగన్ సిఎం కావాలి

### బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

రాష్ట్రం బాగుండాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి సిఎం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని సంగయ్య పేట 7వ వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివద్ధిని ప్రజలకు వివరించారు. నందికొట్కూరు ఎమ్మెల్యేగా డాక్టర్ ధార సుధీర్‌ను, నంద్యాల ఎంపీగా అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, యువ నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, కౌన్సిలర్ షేక్ నాయబ్, పట్టణ ఉపాధ్యక్షులు చింతా విజ్జి, ఉపేంద్ర రెడ్డి, మైనారిటీ జోనల్ ఇంచార్జి అబూబక్కర్, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, లాయర్ నజీర్ అహ్మద్, శ్రీ నంది జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, నందికొ ట్కూరు పట్టణ యూత్ వింగ్ ప్రెసిడెం ట్ లడ్డూ, పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, నందికొ ట్కూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ బొల్లెద్దుల రామక్రిష్ణ, కౌన్సిలర్ లు చాంద్ భాష, చెరుకు సురేష్, కాటెపోగు చిన్నరాజు, అబ్దుల్ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.


7 వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

### సంక్షేమం, అభివృద్ధి వైసిపితోనే సాధ్యం

**- ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి, బాబుల్ రెడ్డి**

**బేతంచర్ల :** సంక్షేమం, అభివృద్ధి చేయడం వైసిపి ప్రభుత్వానికే సాధ్యమని బేతంచెర్ల మండలం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో సర్పంచ్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ముచ్చటగా మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం బాయ్ సర్పంచ్ యుగంధర్ రెడ్డి, గోరుమాన్ కొండ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు, గూని నాగరాజు, రామళ్లకోట కృష్ణుడు, చంద్రశేఖరయ్య, బలపాలపల్లి ఎద్దులన్న, కృష్ణ రామానా యుడు, తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్రగౌడ్‌ను గెలిపించి బహుమతిగా ఇస్తాం

**- జనసేన ఇన్‌ఛార్జీ వెంకప్ప**

**ప్రజాశక్తి - దేవనకొండ**

ఆలూరు నియోజకవర్గం ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్‌ను గెలిపించి బహుమతిగా ఇస్తామని జనసేన ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప తెలిపారు. శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో దేవనకొండ శ్రీలక్ష్మీ రంగా కల్యాణ మండప ఆవరణలో ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా టిడిపి కార్యాలయం నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రధాన రహదారి గుండా ర్యాలీగా వచ్చి బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చింత సురేష్ బాబు, నియోజకవర్గం అభ్యర్థి వీరభద్ర గౌడ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వెంకటరాముడు, ఆస్పరి మాజీ జడ్‌పిటిసి, దేవనకొండ మాజీ ఎంపిపి కప్పట్రాళ్ల బొజ్జమ్మ రామచంద్ర నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో జనసైనికులు, బిజెపి, టిడిపి కార్యకర్తలు కలిసికట్టుగా టిడిని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి మరచి సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. రైతుల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు చిల్లిగవ్వ కూడా కేటాయించలేదని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు కేటాయించి నియోజవర్గంలో వేదవతి ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతాయని తెలిపారు. వలసల నివారణలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. టిడిపి, బిజెపి, జనసేన, లోక్‌సత్తా నాయకులు బడిగింజల రంగన్న, రామారావు నాయుడు, మల్లయ్య, రాందాస్ గౌడ్, మల్లికార్జున గౌడ్, రమణారెడ్డి, రాజశేఖర్ గౌడ్, వెంకట స్వామి గౌడ్, మాల బండ్లయ్య, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పెద్దయ్య, తెలుగు యువత అధ్యక్షులు రాజాసాబ్, బిజెపి మండల అధ్యక్షులు రవి, జనసేన నాయకులు సరోజ, జగదీష్, లోక్‌సత్తా నాయకులు శేఖర్, వెలమకూరు, బేతపల్లి, చెల్లెల చెలిమల, గుడిమిరాల సర్పంచులు భాస్కర్, మహేశ్వర్ రెడ్డి, చిన్న రామప్ప, శేషాద్రి రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెర్నేకల్ వెంకప్ప



విజయకేతనం చూపుతున్న విద్యార్థులు

## అక్షరశ్రీ అఖండ ఫలితాలు

**ప్రజాశక్తి - ఆదోని**

ఆదోనిలోని అక్షరశ్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అఖండ విజయం సాధించారని డైరెక్టర్ మేఘనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో కెఎం.జయశ్రీ 465, కృష్ణశ్రీ 464, బైపిసిలో బి.అనుష 433, సనాఖాన్ అలీలా 429, సీనియర్ ఇంటర్ ఎంపిసిలో బి.నిఖిత 984, బైపిసిలో ఎం.ఇందు 983 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఎంపిసిలో 96 శాతం, బైపిసిలో 94 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఉత్తమ ఫలితాలకు కృషి చేసిన అధ్యాపకులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.



తల్లిదండ్రులతో అనూష

## కళాశాల టాపర్‌గా అనూష

**ప్రజాశక్తి- దేవనకొండ**

మండలంలోని తెర్నేకల్ గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన కిరణ్, జయలక్ష్మి దంపతుల కుమార్తె తమ్మిశెట్టి అనూష ఇంటర్‌లో కళాశాల టాపర్‌గా నిలిచారు. అనూష ఆరేకల్‌లోని మహాత్మ జ్యోతి బాపులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాల ఇంటర్మీడియట్ ఎంపిసిలో 1000 మార్కులకు 965 మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు శనివారం హర్షం వ్యక్తం చేశారు.

## కళాశాల టాపర్‌గా మనేకుర్తి విద్యార్థి

**ప్రజాశక్తి-ఆలూరు**



మండలంలోని మనేకుర్తి గ్రామంలోని రైతు కుటుంబానికి చెందిన ఎం.అల్లప్ప, లింగమ్మ కుమారుడు మరకట్టు గణేష్ విజయ వాడలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ బైపిసిలో 980/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. మంచి మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావడంతో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, గ్రామస్తులు శనివారం హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి : ఎంఇఒ-2

**ప్రజాశక్తి - కౌతాళం**

విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివినప్పుడే అనుకున్నది సాధించగలరని, సమాజంలో ఉన్నత స్థానం పొందగలరని ఎంఇఒ-2 శోభారాణి తెలిపారు. శనివారం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి విద్యను నేర్చుకున్నప్పుడే తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు వస్తుందని సూచించారు. డివిజన్ స్థాయి అబాకస్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్టులో 3, 4, 5వ తరగతుల విద్యార్థులు, టార్గెట్ ఐఐటి సంస్థ వారు నిర్వహించిన పరీక్షల్లో, ఆదోని డివిజన్ స్థాయి లక్ష్మమ్మ అవ్వ ఆధ్యాత్మిక కేంద్రం వారు నిర్వహించిన క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినికి, పోటీ పరీక్షల్లో మొదటి, ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష మాట్లాడారు. మారుమూల గ్రామంలో కూడా అన్ని సౌకర్యాలతో పాఠశాలలో ప్రతి విద్యార్థికీ క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, పర్యవేక్షకులు జయలక్ష్మి, రాజు, భీమేష్, సబిహా, సీనియర్ ఉపాధ్యాయులు ఈరన్న, పరమేష్, శిరీష పాల్గొన్నారు.




విద్యార్థులను అభినందిస్తున్న శోభారాణి



విద్యార్థులతో అధ్యాపకులు

## విశ్వనారాయణ విజయ దుందుభి

**ప్రజాశక్తి - ఆదోని**

ఆదోనిలోని విశ్వనారాయణ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. సీనియర్ ఇంటర్ హెచ్ఇసిలో లీనా వసుంధర 948, ఎంపిసిలో లక్ష్మి 862, సిఇసిలో సి.మానస 837, జూనియర్ ఇంటర్ ఎంపిసిలో ఎస్.గౌస్ 453, ఎస్.మహిమ కుమారి 416, సిఇసిలో కె.మల్లీశ్వరి 420, బైపిసిలో ఎన్.నీహారిక 398 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ కె.మల్లికార్జున శనివారం తెలిపారు. విజయానికి కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

**- వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య**

**ప్రజాశక్తి - ఆస్పరి**

రాష్ట్రాభివృద్ధిని చూసి వైసిపి ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని వైసిపి ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి కోరారు. శనివారం మండలంలోని ములుగుందం గ్రామంలో వైసిపి ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సమక్షంలో టిడిపి ఎంపిటిసి-2 వీణా రెడ్డి, మనోహర్ రెడ్డి, టిడిపి సర్పంచి శ్యామలమ్మ, ఏసోబు దంపతులతో పాటు మరో 100 కుటుంబాలు వైసిపిలో చేరాయి. ముందుగా గ్రామంలోని వైసిపి నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి బాణసంచా కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నుంచి బి.విరుపాక్షి, కర్నూలు ఎంపీగా బివై.రామయ్యను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అధికారంలోకి రాగానే మండలంలోని జొహరాపురం గ్రామంలో సమ్మర్ స్టోరేజీ సంపు ఏర్పాటు చేసి మండలానికి నీరు సరఫరా చేస్తామని తెలిపారు. వేదవతి రిజర్వాయర్ పూర్తి చేసి ఆలూరు తాలూకాను సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అలాగే ఆలూరులో జింకల పార్కు ఏర్పాటు చేసి, రైతులు పండించిన పంటలను కాపాడుతామన్నారు. వైసిపి తాలూకా నాయకులు వైకుంఠం మల్లికార్జున, శశికళ, కృష్ణమోహన్, జెసిఎస్ జిల్లా కన్వీనర్ సురేంద్ర రెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మన్ సౌమ్యారెడ్డి, ఆలూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి, జిల్లా కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, ఆస్పరి, దేవనకొండ జడ్‌పిటిసిలు దొరబాబు, కిట్టు, ఆస్పరి, చిప్పగిరి మండల కన్వీనర్లు పెద్దయ్య, మారయ్య, సొసైటీ ఛైర్మన్ కట్టెల గోవర్ధన్, మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచి నెల్లూరప్ప, హరికృష్ణ, వెంకటేష్, ఎంపిటిసి రాధాకృష్ణ, నాయకులు కేశవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కరుణాకర్, చిన్నయప్ప, ఎల్లప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య

## ఇంటర్ ఫలితాల్లో 'శ్రీబాలాజీ' సత్తా

**ప్రజాశక్తి - ఆదోని**



ఇంటర్ ఫలితాల్లో శ్రీబాలాజీ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కరస్పాండెంట్ కెఎస్.మురళీ బాబు, ప్రిన్సిపల్ ఎస్.హనుమంతు తెలిపారు. శనివారం ఆదోనిలోని శ్రీబాలాజీ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో పిఎమ్‌డి.జునైద్ 452, ఎంఇసిలో కె.షహీనా బాను 470, సిఇసిలో ఎ.సంతోష్ కుమార్ 441, సీనియర్ ఇంటర్ ఎంపిసిలో పి.మహేష్ కుమార్ 970, సిఇసిలో బి.నజ్మ 939, ఎంఇసిలో బి.భావనశ్రీ 918 మార్కులు సాధించారని తెలిపారు. కృషి చేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## 'అభివృద్ధిని చూసి ఓటేయండి'

**ప్రజాశక్తి - కౌతాళం**

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వైసిపికి ఓటేయాలని టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి సతీమణి గిరిజమ్మ, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కుమార్తె ప్రియాంక రెడ్డి, వీణ, అనూష, కుమారి కోరారు. శనివారం కౌతాళంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కాలనీల్లోని ప్రజలు రోడ్డు, నీటి సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. ఎన్నికల అనంతరం వాటిని తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, సర్పంచి పాల్ దినకరన్, నాయకులు అవతారం, చౌదరి బసవరాజ్, తిక్కయ్య, రామన్న, దాట్ల సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, భీమేష్, పాండురంగారెడ్డి, సోమిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, బసప్ప గౌడ్, మరి గౌడ్ పాల్గొన్నారు.

**డిగ్రీ మొదటి సెమిస్టర్ హానర్స్**

## ఫలితాల్లో రావూస్ విజయభేరి

**- పట్టణ టాపర్లుగా నిలిచిన విద్యార్థులు**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

రాయలసీమ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ హానర్స్ ఫలితాల్లో పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. ఎమ్మిగనూరు పట్టణ టాపర్లుగా ప్రతిభ చాటారు. బీఎస్సీ హానర్స్ కోర్సులైన స్టాటిస్టిక్స్‌లో బి.సుకన్య 8.15, జికె.స్వప్న 7.78, జువాలజీలో ఎమ్.మధుమతి 8.29, కె.పవనశ్రీ 7.95, బోటనీలో టి.ఉష 8.14, ఐష 7.62, ఫిజిక్స్‌లో బి.మానస 7.36, కె.తిరుమలశ్రీ 7.23, మ్యాథమేటిక్స్‌లో థైసన్ 7.53, ఎన్.రిహన 6.59, కంప్యూటర్స్‌లో జి.పుష్ప 7.43, జి.కైఫ్ 7.39, బికామ్ హానర్స్‌లో పి.సుమాంజలి 7.16, ఎస్.నఫీసబాను 7.08, బిఎ హానర్స్ కోర్సులైన హిస్టరీలో ఎస్.ఐష 7.44, డి.ఫాతిమా 7.24, పొలిటికల్ సైన్స్‌లో కె.మహ్మద్ జయిద్ 7.80, ఎస్.ఉమేహాని 7.54, తెలుగు హానర్స్‌లో కె.ముంతాజ్ 7.08, టి.దివాకర్ నాయుడు 7.01, ఎకనామిక్స్‌లో జి.సమియ 6.03, బి.తిరుమలేష్ 6.02 జిపిఎలతో పట్టణ టాపర్లుగా, గ్రూప్ టాపర్లుగా నిలిచారు. స్టాటిస్టిక్స్ హానర్స్‌లో వంద శాతం, మ్యాథమేటిక్స్ హానర్స్‌లో వంద శాతం, ఫిజిక్స్ హానర్స్‌లో వంద శాతం, జువాలజీ హానర్స్‌లో 84 శాతం, బోటనీ హానర్స్‌లో 82శాతం, కంప్యూటర్స్ హానర్స్‌లో 75శాతం, బికామ్ హానర్స్‌లో 64 శాతం, తెలుగు హానర్స్‌లో వంద శాతం, హిస్టరీ హానర్స్‌లో 69 శాతం, పొలిటికల్ సైన్స్ హానర్స్‌లో 89శాతం, ఎకనామిక్స్ హానర్స్‌లో 67 శాతం ఉత్తీర్ణత సాధించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సిఇఒ తిరుమలరెడ్డి, సిఒఒ సుజనారెడ్డి, ప్రిన్సిపల్ ఇర్ఫాన్, నోడల్ ఆఫీసర్ మనోహర్, అధ్యాపకులు వెంకటేష్, నూర్ బాషా, పవిత్ర, నందిని, జయలక్ష్మి, అన్నపూర్ణ, విజయ్ కుమార్, నరసింహులు, రామకృష్ణ, విజయరాజు, గోరంట్ల, పాలరాజ్, వీరేష్, మనోహర్, ధనుంజయ, గోవిందులు శనివారం అభినందించారు.



మంచి మార్కులు సాధించిన విద్యార్థులతో రావూస్ యాజమాన్యం, అధ్యాపకులు

# అత్యుత్తమ మార్కులతో 'వెలాసిటీ' విద్యార్థుల ప్రభంజనం


బిసి ఇందిరా సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

## 50 కుటుంబాలు టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి - బనగానపల్లె**

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా సమక్షంలో కొలిమిగుండ్ల మండలం బెలుం సింగవరం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో శనివారం చేరారు. టిడిపిలో చేరిన బెలుం సింగవరం బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి, బిజ్జం విశ్వనాథరెడ్డి, కైప వెంకటసుబ్బారెడ్డి, నడిపి దస్తగిరి, నసరుద్దీన్, రఘునాథ్ రెడ్డి, కాటా గణేష్, తోటరామయ్య, బిజ్జం చిన్న వెంకటరామిరెడ్డి, షేక్ నన్నే భాష, కైప వెంకటేష్ రెడ్డి, షేక్ బొడ్డు హుసేన్ షా, నడిపి కంబగిరి రాముడు, పెద్ద కంబగిరి రాముడు, మాదిగ మద్దయ్య, షేక్ మౌలాలి, షేక్ మహమ్మద్ వలి, షేక్ ప్రక్రుద్దీన్, చిన్న వలి, షేక్ మస్తాన్ వలి, మునగల శ్రీరాముడు, మాదిగ మద్దయ్య, మాదిగ చిన్న కంబయ్య, నడిపి కంబయ్య, లోడుగు చిన్న ఓబులేసు, మాదిగ మద్దయ్య, పెద్ద ఎద్దులోడు, మునగాల గిరి, మునగల భాస్కర్, దొమ్మిరి సురేంద్ర, బూరగల కంబగిరి రాముడు, మునగల కృష్ణయ్య (ఎమ్మార్పీఎస్)లకు బిసి ఇందిర పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిసి ఇందిరా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగం పోవాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఐవి పక్కిరారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఉన్న వెలాసిటి జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. సీనియర్ బైపీసీలో షేక్ సుమయా తబస్సుమ్-980, ఎంపిసిలో పి.నిరంజన్ 973, సిఇసిలో మైథిలీ 950 మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ కే.శ్రీనివాసరావు తెలిపారు. అలాగే జూనియర్ విభాగంలో ఎంపిసి జి.చరిత 462, వి. వైష్ణవి 460, బైపీసీలో జె.వి మధుశ్రీ 431, ఎస్.అఫ్సాన్ 422 మార్కులు సాధించారన్నారు. సీనియర్ విభాగంలో 900 పైన మార్కులు 26 మంది, జూనియర్స్‌లో 400 పైన మార్కులు 60 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ కే. శ్రీనివాసరావు , అకాడమిక్ హెడ్ మాధవి లత అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు స్వయంగా పాల్గొని కళాశాల అధ్యాపకులను అభినందించి, ధన్యవాదాలు తెలిపారు.


అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో వెలాసిటీ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

## ఇంటర్‌లో 'నేషనల్' విద్యార్థుల విజయభేరి

**ప్రజాశక్తి - నంద్యాల**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో నంద్యాల శ్రీనివాస్ నగర్‌లోని నేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. సీనియర్ విభాగంలో ఎంపిసిలో ముస్కాన్ 960, ముబీనా కౌసర్ 948, బైపిసిలో ఆఫ్రీన్ 950, అఫ్రీన్ 924, సమీర్ 899, సీఈసీలో నాగాంజలి 911, షమీం బేగం 858, సమీరా 849, హెచ్ సి ఎం ఎల్ లో సోహెల్ 908, హీన 879, తస్లీమ్ 875, సిఎస్సిలో సుహానా 954,తబస్సుం 935, విష్ణువర్ధన్ 897, ఎంఎల్టిలో సుదర్శన్ 900, జాన్ పాల్ 896, పర్వీజ్ సబ 875 మార్కులు సాధించారు. జూనియర్స్ విభాగంలో ఎంపిసిలో అఖిల్ 458, జగదీష్ 428, హరిణి బాయ్ 413, బైపిసిలో నాగేశ్వరి 395, యాస్మిన్ 371, సీఈసీలో హరి గోవింద 384, నూరున్నిసా 325 , హెచ్‌సిఎంఎల్‌లో సుహాన 456, సమీరా 440, సిఎస్‌ఈలో ఫిరోజ్ ఖాన్ 426, విజయ్ 400, ఎమ్మెల్టిలో సానియా 471, తబస్సుం 468 మార్కులు సాధించారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను, ఇందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ ప్రత్యేకంగా అభినందించారు.


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ ఇంతియాజ్ అహమ్మద్

## ఒక్కటైన చల్లా, కాటసాని కుటుంబాలు

**ప్రజాశక్తి - అవుకు**

వైసిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జి, మాజీమంత్రి రామసుబ్బారెడ్డి సమక్షంలో చల్లా, కాటసాని కుటుంబాలు వారి మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకొని శనివారం ఒక్కటయ్యారు. గత కొంతకాలంగా ఒకే పార్టీలో ఉన్న ఈ రెండు కుటుంబాలు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు ఉండటంతో కార్యకర్తలు, అభిమానుల మధ్య ఒకింత సందేహం నెలకొని ఉండేది. ఆ సందేహాలకు తెరదీస్తూ ఒక్కటయ్యారు. ఈ రెండు కుటుంబాల కలయికతో వైసిపి గెలుపు ఖాయమని ఆ పార్టీ అభిమానులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇకపై గ్రామాల్లో చల్లా, కాటసాని సంయుక్తంగా గ్రామాల్లో ప్రచారాలు చేయుటకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు చల్లా కార్యకర్తలు పేర్కొంటున్నారు.

## రూ. 20 లక్షల నగదు స్వాధీనం

**ప్రజాశక్తి - పాణ్యం**

పాణ్యం మండలం తమ్మరాజుపల్లె చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా సరైన ఆధారాలు లేని రూ. 20 లక్షల నగదును పాణ్యం సిఐ నల్లప్ప శనివారం స్వాధీనం చేసుకున్నారు. కర్నూల్ నుంచి నంద్యాల వైపు వెళుతున్న కారులో ఎటువంటి ఆధారాలు లేకుండా నగదును తరలిస్తున్న కల్లూరు గౌతమి నగర్ రంగారెడ్డి నుండి రూ. 20 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ అశోక్, పోలీస్, బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహానంది కోనేటి నీరు ఎంతో శుద్ధమైనది - ఇంటాచ్ సంస్థ జిల్లా కన్వీనర్

**ప్రజాశక్తి - మహానంది**

మహానంది క్షేత్రంలోని కోనేటి నీరు ఎంతో శుద్ధమైనదని భారతీయ ఇంటాచ్ సంస్థ నంద్యాల జిల్లా కన్వీనర్ ఎం.వి.శివకుమార్ రెడ్డి తెలిపారు. కోనేరు నీళ్లను భూగర్భ జలవనరుల శాఖ ద్వారా పరీక్షించిన ధవపత్రాన్ని శనివారం నంద్యాలలో జరిగిన ఇంటాచ్ సంస్థ సమావేశంలో మహానంది ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డికి, వేదపండితులు రవిశంకర్ అవధాని, ప్రధానార్చకులు అర్జున శర్మల సమక్షంలో సమర్పించారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ ఈ రిపోర్ట్‌లో నీటి పిహెచ్ లెవెల్స్ 7.1గా ఉందన్నారు. మహానంది కోనేరుకి ప్రత్యేక గుర్తింపు తేవడానికి కృషిని ప్రారంభించామని జిల్లా కన్వీనర్ శివకుమార్ రెడ్డి, ప్రతినిధి సేతురామన్‌లు తెలిపారు.


మాట్లాడుతున్న ఇరిగెల రాంపుల్లారెడ్డి

## వైసిపికి బుద్ధి చెప్పాలి : ఇరిగెల

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

రానున్న ఎన్నికల్లో వైసిపికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ తాలూకా ఇన్‌ఛార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో తాలూకా ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరుల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జనసేన, టిడిపి కూటమి అభ్యర్థుల విజయంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామికి విశేష పూజలు

**ప్రజాశక్తి - రుద్రవరం**

రుద్రవరం సమీపంలో వెలిసిన వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలతో విశేష పూజలు నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని పలు మండలాల నుంచి భక్తులు వందలాదిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు దాతలు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

## పొన్నాపురం నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తాం : టిడిపి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

పొన్నాపురం కాలనీలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేస్తామని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం నంద్యాల టౌన్ 19వ వార్డు పొన్నాపురం కాలనీలో వార్డు నాయకులు షేక్ మున్న, కే జగదీష్, వడ్డే జనార్ధన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్‌కి ఒక ఓటు, రెండో ఓటు ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాగమద్దిలేటి, ముద్దం నాగ నవీన్, సురేష్ చౌదరి, కాజా శంకర్ , జగదీష్ ప్రసాద్ గౌడ్, విజయ్ గౌరీ యాదవ్, శ్రీలక్ష్మి, శిల్పా జ్యోతి, నాగరత్నమ్మ, కొమ్ము హరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. **సంజామల** : వచ్చే ఎన్నికలలో నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి శబరి, బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి జనార్దన్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంజామల మండల కేంద్రంలో కమలాపురి సర్పంచ్ విజయలక్ష్మి, సరోజ, గీత తదితరులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమలాపురి చంద్రశేఖర్ రెడ్డి, సంజామల మద్దిలేటి, మాధవ, మల్కి హుస్సేన్, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.


సంజామలలో ప్రచారం నిర్వహిస్తున్న కమలాపురి సర్పంచి

## పెద్ద కొట్టాలలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

**ప్రజాశక్తి - నంద్యాల రూరల్**

నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని శనివారం పెద్దకొట్టాల గ్రామంలో చేపట్టారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రకటించిన 9 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటేయాల్సిందిగా అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రచారంలో భాగంగా గ్రామస్తులు కృష్ణారెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు.


కాంగ్రెస్ 9 గ్యారెంటీ పథకాలను తెలుపుతున్న గోకుల కృష్ణారెడ్డి

## వైసిపి ప్రభంజనంలో పొత్తులు చిత్తు : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

ప్రతిపక్షం ఎన్ని పొత్తులు పెట్టుకున్నా వైసిపి ప్రభంజనంలో చిత్తుకావడం ఖాయమని నంద్యాల ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు సిఎంగా పనిచేసి ప్రజలకు గుర్తుండిపోయే ఒక్క సంక్షేమ పథకం కూడా ప్రవేశపెట్టలేదని విమర్శించారు. టిడిపి అభ్యర్థి ఎన్ ఎం డి ఫరూక్ 17 సంవత్సరాలు అధికారం అనుభవించి నంద్యాల ప్రజలకు ఒక్క పని కూడా చేయలేదని ఆరోపించారు. శనివారం నంద్యాలలోని 20వ వార్డు ఏకలవ్య నగర్, ఎన్జీవోస్ కాలనీలో వైసిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ మురళి, వార్డు ఇంచార్జ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, పోచా జనార్ధన్ రెడ్డి, ఆర్‌జియం కళాశాల చైర్మన్ మిద్దె శివరామ్‌లు ఎన్నికల ప్రచార నిర్వహించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించి, వచ్చే ఎన్నికలలో నంద్యాలలో వైసిపి అభ్యర్థిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డి, డాక్టర్స్ వింగ్ ఎస్ఎండి రఫీ, గురురాజా కోచింగ్ సెంటర్ చైర్మన్ దస్తగిరి రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్, నంద్యాల 3వ పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, సాయిరాం రెడ్డి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

**మాజీ మంత్రి శిల్పా సమక్షంలో వైసిపిలోకి పలువురు ముస్లింలు** : నంద్యాల పట్టణంలోని నడిగడ్డ రెండో వార్డుకు చెందిన షేక్ ఫరస్ రహిమాన్ అతని కుటుంబ సభ్యులు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైసిపిలో చేరారు. షేక్ ఫరస్ఇర్ఫాన్, షేక్ ఇలియస్, షేక్ నిజాముద్దీన్, షేక్ అసదుల్లా, షేక్ ఆసిఫ్, సయ్యద్ గౌస్, సయ్యద్ మోసిన్, నాయకులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో భాగంగా దోశ వేస్తున్న శిల్పా రవి

# వైసిపితోనే సంక్షేమ పాలన

**- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

సంక్షేమ పాలన కొనసాగాలంటే వైసిపికి మద్దతు ఇవ్వాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. శనివారం పట్టణంలోని 33వ వార్డు లక్ష్మి పేట, పాత కల్లుపెంట నుంచి బుట్టా రేణుక, వార్డు ఇన్‌ఛార్జీ వడ్డే వీరేష్, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తుందని, జగన్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో తాగునీటికి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని, చేనేతలను అన్ని విధాలుగా ఆదుకుంటామని, టెక్స్‌టైల్స్ పార్కును ఏర్పాటు చేస్తామని తెలిపారు. బుట్టా శివ నీలకంఠ, వార్డు నాయకులు భీమేష్, టికె.బసన్న, రామదాసు, రవి, నజీర్, బషీర్, రమేష్, రాష్ట్ర కుర్ణి కార్పొరేషన్ ఛైర్మన్ బుట్టా శారద, రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాచాని వెంకటేష్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అబ్రార్, కౌన్సిలర్లు నీలకంఠ, సుధాకర్, వాహిద్, ఇస్సాక్, రాజారత్నం, ఇన్‌ఛార్జీలు కోటకొండ నరసింహులు, విశ్వనాథ, రమేష్, వినయ్, ప్రతాపరెడ్డి, గట్టు రఫీ, నాయకులు షేక్ చాంద్, సలీం, రజాక్, ప్రభాకర్, గోకారి, యూసుఫ్, శ్రీరాములు, నాగేంద్ర, సోమిరెడ్డి, మంజునాథ్, బుట్టా యూత్ నాయకులు ఫయాజ్, ఉబేద్ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా రేణుక



టిడిపిలో చేరుతున్న యాపిలయ్య, అనుచరులు

# టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్

**- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్ సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 19వ వార్డుకు చెందిన బిజెపి నేత, వాల్మీకి సీనియర్ నాయకులు యాపిలయ్య, ఆయన అనుచరులు సుమారు 500 మంది టిడిపి 19వ వార్డు నాయకులు శిల్పి భాస్కర్, టిడిపి వార్డు కమిటీ, వాల్మీకి మాజీ కౌన్సిలర్ రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా యాపిలయ్య మాట్లాడారు. రాష్ట్రంలో అరాచకపాలన పోయి సుపరిపాలన రావాలంటే టిడిపితోనే సాధ్యమని తెలిపారు. టిడిపి ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులమై టిడిపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. వీరికి బీవీ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# టిడిపితోనే బీసీలకు సముచిత స్థానం

**- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి**

**ప్రజాశక్తి - పెద్దకడబూరు**

టిడిపితోనే బీసీలకు సముచిత స్థానం కల్పించారని టిడిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని తారాపురం, రంగాపురం, చిన్నకడబూరు, మేకడోణ, నౌలేకల్, ముచ్చిగిరి, కల్లుకుంట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీలపై నమ్మకంతోనే బోయ సామాజిక వర్గానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్, కురువ సామాజిక వర్గానికి కర్నూలు ఎంపీ టికెట్ కేటాయించారని తెలిపారు. మంత్రాలయం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి నియోజకవర్గాన్ని ఎక్కడా అభివృద్ధి చేయలేదని విమర్శించారు. టిడిపి బీసీ అభ్యర్థి తనకు సరైన పోటీ కాదని అనడం సరికాదని, దమ్ముంటే వైసిపి నుంచి బీసీలకు టికెట్ ఇప్పించి గెలుపించుకోవాలని సవాలు విసిరారు. టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, నాయకులు ఏసేపు, హనుమంతరెడ్డి, అంజయ్య, విజయ్ కుమార్, వీరేష్ గౌడ్, నరసన్న, లక్ష్మన్న, మహాదేవ, రాజు, మానప్ప, దశరథ రాముడు, దాసప్పరెడ్డి, తాయప్ప, హనుమంత పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న రాఘవేంద్రరెడ్డి

## స్ట్రాంగ్ రూమ్‌లో ఓటింగ్ సామగ్రి

**ప్రజాశక్తి - మంత్రాలయం**

ఎన్నికల నిర్వహణలో మంత్రాలయానికి చేరిన ఓటింగ్ సామగ్రి, ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు మంత్రాలయం చేరుకున్న ఎన్నికల సామగ్రిని, స్థానిక పరిమళ పాఠశాలకు చేరిన ఇవిఎంలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పరచి తాళాలు వేసి తలుపులకు సీల్ వేశారు. తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, ఇడిటి గురురాజరావు, డిటి రాఘవేంద్ర, సిఐ ఎరిషావలీ ఉన్నారు.

## అంబేద్కర్‌ను అనుసరించండి

**- ప్రధానోపాధ్యాయులు శాంతరాజు**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

విద్యార్థులు చదువులో అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని మాచుమాన్‌దొడ్డి ప్రధానోపాధ్యాయులు శాంతరాజు కోరారు. శనివారం మాచుమాన్‌దొడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ఈరేష రాజు, మునిస్వామి, అపర్ణ లత పాల్గొన్నారు.

# జిల్లా అధికారులకు నివేదిస్తాం

**- డిప్యూటీ డిఇఓ వెంకటరమణారెడ్డి**

**ప్రజాశక్తి - నందవరం**

విద్యార్థిని కొట్టిన విషయంపై అదే తరగతి విద్యార్థులు ఇచ్చిన నివేదికలను జిల్లా అధికారులకు పంపిస్తామని ఆదోని డిప్యూటీ డిఇఓ వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన విషయంపై డిప్యూటీ డిఇఓ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శుక్రవారం కటింగ్ సరిగ్గా లేదని విద్యార్థిని కొట్టారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టామని తెలిపారు. సంఘటన జరిగిన సమయంలో ఉన్న విద్యార్థులను విచారించినట్లు చెప్పారు. పిఇటిని కూడా వివరణ కోరామని తెలిపారు. క్రమ శిక్షణలో భాగంగానే చిన్నగా కొట్టానని, పిల్లలపై తనకు ఎలాంటి కక్ష లేదని తెలిపారని అన్నారు. రెండు నివేదికలను జిల్లా అధికారులకు పంపిస్తామని తెలిపారు. అనంతరం పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించి, లైబ్రేరియన్ విద్యార్థులకు పుస్తకాలు సరిగ్గా ఇవ్వలేదని, రికార్డు చేస్తే తెలుస్తుందని, ఇలాంటివి మళ్లీ జరిగితే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఎంఇఒ-2 రఘునాథ్ ఉన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

ఎమ్మిగనూరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అండ్ కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. శనివారం స్థానిక ఎంజి పెట్రోల్ బంక్ సర్కిల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారుల అసోసియేషన్ అధ్యక్షులు నీలకంఠ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. మొదటి రోజు రియల్ ఎస్టేట్ వ్యాపారి భీమవరం శివ మజ్జిగ అందజేశారు. నీలకంఠ, మధుబాబు నాయుడు, శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ... వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అసోసియేషన్ సభ్యులు తట్టే బుడ్డప్ప, ప్రభాకర్ రెడ్డి, గాజుల నారాయణ, హారి, కోసిగి శ్రీనివాసులు, మధు రెడ్డి, ఉప్పర రవి, మల్లికార్జున రెడ్డి, రామకృష్ణ, శంకర్, నాగేంద్ర, వెంకటేష్, నరసింహులు, ఫక్కీరప్ప, రామాంజనేయులు, సుధాకర్ గౌడ్, రంగన్న, రాజారాం, శ్రీరాములు, ఖాజా, చంద్ర, శివ, నాగరాజు, దస్తగిరి, రఘు, విజయ్, విజయ్, నాగరాజు, డ్రైవర్ ఈరన్న, రాజేష్, ఉరుకుంద, గణేష్, సలీం, విజిఆర్.రవి, బాబా ఖాన్, నాగన్న, యర్రన్న, వెంకటాపురం ఎల్లప్ప పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

## అనుమతుల్లేకుండా తరలిస్తే కేసులు : ఎస్ఐ

**ప్రజాశక్తి- ఆలూరు**

ఎన్నికల కమిషన్ అనుమతులు లేకుండా వాహనాల్లో పార్టీకి సంబంధించిన ఏవైనా తరలిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్.ఓబులేసు తెలిపారు. శనివారం ఆలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ఆలూరు, ఆదోని రోడ్డులో బెల్లిగుండు ఆంజనేయస్వామి క్రాస్ రోడ్డు వద్ద ఫాస్ట్ టీం డిప్యూటీ తహశీల్దార్ బి.బ్రహ్మయ్య, ఎస్ఐ ఓబులేసు సిబ్బందితో కలిసి వాహనాల చేపట్టారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎపి 39 ఎంబి 6819 నెంబర్ గల కారులో ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా వైసిపి జెండాలు, స్టిక్కర్స్, బ్యాడ్జీలు, టీ షర్టులు, కండువాలు, బ్యాగులు, పాంప్లెట్స్ తరలిస్తున్న కారును సీజ్ చేశారు. కారు యజమాని గురునాథ్ రెడ్డిని, డ్రైవర్ బొంటుపల్లి సురేష్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

# 'ఎంసిసి నిబంధనలు పాటించడం తప్పనిసరి'

**ఆదోని :** రాజకీయ ప్రచారాలకు, పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సూచించారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సబ్ కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల ప్రవర్తన నియమావళి, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలు, రాజకీయ పార్టీ ప్రచారాలపై, ఇంటింటి ప్రచారాలపై 48 గంటలు ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. డీఎస్పీ శివ నారాయణస్వామి, ట్రెయినీ డీఎస్పీ ధీరజ్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, డిఎల్‌పిఒ కార్యాలయపు పరిపాలన అధికారి వీరభద్రప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

# దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**- ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికుమార్**

**ప్రజాశక్తి - ఆదోని**

ఆదోని డివిజన్ పరిధిలోని డి.బెళగల్ గ్రామంలో మాల లక్ష్మప్ప, కామాక్షి, మహాదేవిని కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎరుకుల రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆదోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. డాడికి గల వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విచారణ త్వరగా పూర్తి చేసి నిందితులను అరెస్టు చేయాలని ఎమ్మిగనూరు డీఎస్పీని కోరామని తెలిపారు. ఈనెల 11న రాత్రి దాడి జరిగినప్పటికీ కేవలం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని చెప్పారు. ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదని తెలిపారు. దాడికి పాల్పడిన బసవరాజు, శివలింగమ్మ, గిరిజమ్మ, భరత్, వినోద్, చవిటి లక్ష్మిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యాయత్నం కేసు కూడా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బాధితులకు న్యాయం జరిగేలా ఎస్పీని కలుస్తామని తెలిపారు. ఎంఆర్‌పిఎస్ టౌన్ కన్వీనర్ మణికంఠ, పట్టణ నాయకులు బండారి నాగరాజు, సునీల్, రాజు ఉన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న రవికుమార్

# మా నాయకునికి అవమానం... అయినా బీవీ వెంటే

**- టిడిపి కనకవీడు కార్యకర్తలు**

**ప్రజాశక్తి - నందవరం**

టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కృషి చేసిన టిడిపి మండల సీనియర్ నాయకులు రఘు మూర్తి స్వామిని గ్రామానికి చెందిన కొంతమంది అవమానించేలా మాట్లాడడం మంచి పద్ధతి కాదని టిడిపి గ్రామ సీనియర్ కార్యకర్తలు తెలిపారు. శనివారం వారు రఘు మూర్తి స్వామితో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాగళం సమావేశానికి ముందురోజు బీవీ.జయ నాగేశ్వర రెడ్డి నివాసం దగ్గరకు వెళ్లగా మాజీ వైస్ ఎంపిపి రఘుమూర్తి స్వామికి ఎదురైన సంఘటనతో తాము ఆవేదనకు గురయ్యామని తెలిపారు. ఎవరికీ చెప్పుకోలేక ఆయన బయటికి వచ్చి తమతో చంద్రబాబు ప్రజాగళం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి హయాంలో కనకవీడు, పేటలో గ్రామాల్లో తనకంటూ ఒక ప్రత్యేకత స్థానాన్ని ఏర్పరచుకున్నారని తెలిపారు. బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూడా వైస్ ఎంపిపిగా పనిచేస్తూ, ప్రజా మన్ననలు పొందారని చెప్పారు. గ్రామంలో టిడిపి అంటే రఘుమూర్తి, రఘుమూర్తి అంటే టిడిపి అనే విధంగా కార్యకర్తలందరూ స్వామి వెంట ఉన్నామని తెలిపారు. నేడు ఎవరో వచ్చి 'నేను నాయకుని' అని ప్రచారం చేసుకుంటే, ఆ వ్యక్తినీ అందలం ఎక్కిస్తే ప్రతి కార్యకర్త ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. బీవీ ఆలోచించి, ప్రజాబలం ఉన్న రఘు మూర్తి స్వామికి అప్పగించాలని, లేకపోతే తాము ప్రచారం చేయకుండా ఇళ్లలోనే కూర్చుని టిడిపి ఓటు వేస్తామని తెలిపారు. టిడిపి సీనియర్ కార్యకర్తలు డీలర్ శివన్న, భీమన్న, రామాంజినేయులు, పరమేశ్, బతకన్న, బాలయ్య, కిస్టఫర్, నరసింహులు, ఆనంద్‌రాజు, దేవదాసు, లింగన్న, ఏలియ, మాదన్న, దర్గయ్య, విజయ్, బీచుపల్లి, మేకల వెంకట్ రాముడు, బసిగేరి దస్తగిరి, మేకల దస్తగిరి, రమేష్, జైన్ పోగు ఆదం, భాస్కర్, మాల దస్తగిరి పాల్గొన్నారు.



రఘుమూర్తి స్వామితో చర్చిస్తున్న టిడిపి కార్యకర్తలు

## నకిలీ వార్తలను ప్రచురించరాదు: కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో భాగంగా సోషల్ మీడియాలో ప్రసారమయ్యే కథనాలపై ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షిస్తోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎక్కడ కూడా నకిలీ వార్తలను ప్రచురించరాదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం.. ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ , లాఅండ్ ఆర్డర్, ఎన్నికల సమగ్రత, ఎన్నికల ప్రణాళిక,నిర్వహణ తదితర అంశాలపై నకిలీ కథనాల ప్రచురణ, ప్రసారాన్ని ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించడంగా పరిగణిస్తామన్నారు.

## ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంకా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అటువంటి వారికి నమోదుకు మూడు రోజులు మాత్రమే గడువు ఉందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 15తో ముగియనుందన్నారు.2006 మార్చి 31లోపు పుట్టిన వారు ఓటు హక్కు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అని పేర్కొన్నారు. ఇప్పటికే 18ఏళ్ల నిండినా ఓటు హక్కు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

## కెజిబివి విద్యార్థిని నిర్మలకు అభినందన

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

కెజిబివి ఇంటర్మీడియట్ విద్యార్థిని నిర్మల ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసరి అప్పారావు శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు. విద్యార్థిని నిర్మలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తమ కమిషన్ కూడా నిర్మల విద్యాభ్యాసానికి అన్ని విధాలుగా సహకారం చేస్తుందని పేర్కొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ చాటిన రేనువిజయ

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్



టి.రేనువిజయ


కర్నూలు టౌన్‌మోడల్ ప్రభుత జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపిసి ప్రథమ సంవత్సరంలో టి.రేనువిజయ అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటింది. 440 మార్కులకు గాను 420 వచ్చాయి. పేదకుటుంబంలో పుట్టిన ఆమె పట్టుదలతో ప్రభుత్వ కళాశాలలో చదివి మంచి మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, అధ్యాపకులు అభినందించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివిని విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధిస్తారని మరోసారి రేనువిజయ నిరూపించిందన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఎక్కడయినా మంచి మార్కులు వస్తాయని అన్నారు. రెండో సంవత్సంలో కూడా మంచి మార్కులు సాధించాలని సూచించారు.

## డ్రైయినేజీని శుభ్రం చేసిన అధికారులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి- పత్తికొండ

పత్తికొండ పట్టణంలో 15 వార్డులోని శ్రీరాముల పేట, కళ్ళు పెంట కాలనీవాసులు డ్రైనేజీలో చెత్తాచెదారం చేసుకుని దోమలతో నానాఅవస్థలు పడుతున్నారు. అనారోగ్యాలకు గురవుతున్నామని ప్రజాశక్తికి ప్రజలు తెలిపారు. ఈ నెల 9న '15వ వార్డులో డ్రైనేజీ అస్తవ్యస్తం' అనే శీర్షికన ప్రజాశక్తిలో ప్రచురితమైంది. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు జెసిపితో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. శ్రీరాములపేట, కల్లుపెంట కాలనీవాసులు ప్రజాశక్తికి కృతజ్ఞతలు తెలిపారు.





# బాలికలదే పైచేయి...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలే పై చేయి చూపించారు. గత నెల ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలను నిర్వహించగా వాటి ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ విడుదల చేశారు. ప్రథమ సంవత్సరంలో నంద్యాల జిల్లాలో 59 శాతం, కర్నూలు జిల్లాలో 68 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో నంద్యాలలో 70 శాతం, కర్నూలులో 76 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. కర్నూలు జిల్లాలో మొదటి సంవత్సరంలో 19,818 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 13,394 మంది ఉత్తీర్ణత సాధించారు. 9,781 మంది బాలురు పరీక్షలు రాయగా 5,988 మంది ఉత్తీర్ణులయ్యారు. 10,037 మంది బాలికలు పరీక్షలు రాయగా 7,406 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 17,294 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 13,210 మంది ఉత్తీర్ణులయ్యారు. 8,468 మంది బాలురు పరీక్ష రాయగా 6,063 మంది ఉత్తీర్ణత సాధించారు. 8,826 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా 7,147 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురలో 72 శాతం, బాలికల్లో 81 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

నంద్యాల జిల్లాకు సంబంధించి మొదటి సంవత్సరంలో 12,022 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 7,102 మంది ఉత్తీర్ణత సాధించారు. 5,565 మంది బాలురు పరీక్షలు రాయగా 2,850 మంది ఉత్తీర్ణులయ్యారు. 6,457 మంది బాలికలు పరీక్షలు రాయగా 4,252 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురులో 51 శాతం, బాలికల్లో 66 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 9,165 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 6,429 మంది ఉత్తీర్ణులయ్యారు. 3,954 మంది బాలురు పరీక్ష రాయగా 2,482 మంది ఉత్తీర్ణత సాధించారు. 5,211 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా 3,947 మంది ఉత్తీర్ణులయ్యారు.

**నడక భక్తులకు ఇక్కట్లు.:**

కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి ఉగాదికి శ్రీశైలానికి వెళ్లే నడక భక్తులకు అవస్థలు తప్పడం లేదు. ఉగాది ఉత్సవాలకు శ్రీశైలం సిద్ధమైంది. అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో అధికారులు విఫలమయ్యారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పుకుంటున్నా కర్ణాటక నుంచి వచ్చే కాలినడక భక్తులకు అవస్థలు తప్పడం లేదు. నీటి సౌకర్యం లేదు ఖాళీ టాంకులు దర్శనం ఇస్తున్నాయి. మినరల్ వాటర్ కాకుండా సాధారణ నీళ్ల నింపిన నీళ్ల బాటిల్ రూ.30, రూ.40కు విక్రయిస్తున్నారు. మూడు మిరపకాయ బజ్జీలను రూ.30కు విక్రయిస్తున్నారు. అనధికారికంగా, అధిక ధరలకు విక్రయాలు సాగుతున్నా దేవస్థానం అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నీటి సౌకర్యం కల్పించాల్సిన అధికారులు చేతులెత్తేయడంతో కాలినడక భక్తులకు నీటి సమస్య తప్పడం లేదు.

**ఉగాదికి ధరాఘాతం:** ఉగాది రోజున తినే పచ్చడికి మరింత ప్రత్యేకత ఉంది. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఉగాది పచ్చడి తింటే ఎంతో ఆరోగ్యం.తీపి, చేదు, వగరు, పులుపు, కారం,ఉప్పు కలిపి ఉగాది పచ్చడిని చేస్తారు. వచ్చే కాలాల్లో ఆరోగ్యంగా ఉండేందుకు ఈ షడ్రుచులు కలిపిన ఉగాది పచ్చడి తినాలి అని పెద్దలు చెబుతూ ఉంటారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉగాదికి భక్ష్యాలు చేసుకుంటారు. నిత్యావసరాల ధరలు భగ్గుమంటుండటంతో సామాన్యునికి ఉగాదికి ధరాఘాతం తప్పడం లేదు. బక్ష్యాలకు ఉపయోగించే సరుకుల్లో బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు రూ.180 పలుకుతుండగా, వంటనూనె రూ.120కు పైగా, బెల్లం కిలో రూ.80, మైదా పిండి కిలో 50 రూపాయలు, ఒక్క టెంకాయ 20 రూపాయలు పైగా ఇలా అన్ని రకాల ధరలు ఆకాశంలో ఉన్నాయి. మోడీ సర్కార్ వచ్చిన తర్వాత రూ.430 ఉండే గ్యాస్ సిలిండర్ కాస్తా ప్రస్తుతం రూ.1000కి చేరింది. ఏదైనా పిండివంట చేయాలంటే తక్కువగా లెక్కించినా రూ.3 వేలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది.

**కొండెక్కిన కోడి:** చికెన్ కొనాలంటే ముందు పర్సును ఒకటికి రెండుసార్లు తడుముకోవాల్సి వస్తోంది. రికార్డు స్థాయికి చికెన్ ధర చేరుకుంది. తాజాగా మార్కెట్లో కిలో చికెన్ ధర ఏకంగా రూ.300కి చేరింది. గత నెల 10వ తేదీన కిలో చికెన్ ధర రూ.240 ఉంది. గత నెలలో కోడి (లైవ్) కేజీ ధర రూ.120 కాగా, ప్రస్తుతం అది రూ.166కు చేరింది. కర్నూలు నగరంలో స్కిన్తో చికెన్ ధర కిలో రూ.280 ఉండగా కాల్చిన కోడి ధర కిలో రూ.290, స్కిన్ లెస్ చికెన్ కిలో రూ.300 పలుకుతోంది.





## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా జాగ్రత్తలు : ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో రాబోయే ఎన్నికలలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లు, ముందస్తు చర్యలపై పోలీసు అధికారులతో ఎస్‌పి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు డిపాజిట్ చేసుకున్న ఆయుధాలు, ఎగ్జిక్యూట్ చేసిన వారెంట్‌లు, బైండోవర్‌లు, నేర చరిత్ర కలిగిన వారి వివరాలు, సమస్యాత్మక ప్రాంతాలలో కేంద్ర బలగాలతో జరిపిన ఫ్లాగ్ మార్చ్, స్థానికులకు ఇచ్చిన కౌన్సిలింగ్ వివరాలపై ఎస్పీ ఆరాతీశారు. అనంతరం అదికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జెవి సంతోష్, ఇన్స్పెక్టర్ రవీంద్ర, వెంకటేశ్వర్‌రావు, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ జయరాములు, ఆళ్లగడ్డ డిఎస్‌పి షర్ఫుద్దీన్, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి రఘువీర్‌రెడ్డి

## సి బెళగల్ మోడల్ లో పూర్తిగా తగ్గిన ఉత్తీర్ణత

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ లోని మోడల్ స్కూల్లో చదివే ఇంటర్ విద్యార్థుల ఫలితాల్లో పూర్తిగా ఉత్తీర్ణత శాతం పడిపోయింది. ఎంపిసిలో 10 మందికి గాను 3 మంది మాత్రమే పాసయ్యారు. బైపిసిలో 27 గాను 15, ఎంపిసిలో 30 కు గాను 0 శాతం, సిఇసి లో 30 మందికి గాను 6 మాత్రమే మొత్తానికి 67 కు గాను వివిధ గ్రూపుల్లో 24 మంది పాసవడం 35శాం గా నమోదు కావడం ఆశ్చర్యంగా ఉందని పలువురు వాపోతున్నారు.

**కాలేజీ టాపర్లుగా ఆరుగురు విద్యార్థులు**

ఇదే మోడల్ కాలేజీలో ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులు సిఇసిలో టీ కృష్ణవేణి 465, బైపీసీ లో విజయ లక్ష్మీ 404, ఎంపిసిలో జి.శివ 209, ద్వితీయ సంవత్సరంలో బైపిసిలో బి. లావణ్య 874, ఎంపీసీలో పి.దయామని 860 సిఇసిలో ఎం.కళ్యాణిలు టాపర్లుగా నిలిచారు.

## సాయిసుబ్బయ్య రవీంద్ర విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



విద్యార్థులతో పిబివి సుబ్బయ్య, అరుణ్‌కుమార్ తదితరులు

పిఎల్ఎస్ఎన్ అబ్యాస్ వేదిక్ మ్యాథ్స్ ఫైనల్‌డే సెలబ్రేషన్స్ శనివారం నిర్వహించగా సాయి సుబ్బయ్య రవీంద్ర విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రవీంద్ర టాలెంట్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ రిసోర్స్ పర్సన్ అరుణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయాందోళన తొలగించ డంతోపాటు మేధాశక్తికి పెంపొందించడానికి ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. కరస్పాండెంట్ పిబివి సుబ్బయ్య మాట్లాడుతూ అబ్యాస్ నేర్చుకోవడంతో విద్యార్థుల్లో మేధో శక్తి పెంపొందుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్ ప్రశంసా పత్రాలను అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ శారద,కోఆర్డినేటర్స్ అక్తర్ బేగం ,సౌజన్య ,బాలు, సుభద్ర, నాగేంద్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





